# సికింద్రాబాద్ ఉనికిని కాపాడుకుందాం



17న శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి

- ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్


జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్టేట్ రౌండప్
STATE ROUNDUP
శనివారం 17, జనవరి 2026
www.prajajyothinews.com
పేజీలు :10





## ఒకరి నిర్లక్ష్యం మరొకరి కుటుంబానికి

# శాపం కాకూడదు!

- మర్డర్ కేసుల కంటే యాక్సిడెంట్ కేసులే ఎక్కువ
- మీకు చలానా వచ్చిందంటే ప్రమాదానికి దగ్గర ఉన్నట్టే
- విస్తృతస్థాయిలో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు

మేడ్చల్, జనవరి 16 (ప్రజాజ్యోతి) వాహనానికి సంబంధించిన చలానా మీపై విధించబడిందంటే మీరు ప్రమాదానికి దగ్గరలో ఉన్నట్టేనని పోలీసు అధికారులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం 'అరైవ్ అలైవ్ణ 2026 పేరిట రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మేడ్చల్ ప్రజల కోసం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి కడారు వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2025 లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 9 వందలకు తక్కువ మర్డర్ కేసులు ఉండగా, రోడ్డు ప్రమాదాల కేసులు 8 వేలకు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. 18 ఏళ్లు నిండకముందు పిల్లలకు వాహనాన్ని నడిపేందుకు ఇస్తే ప్రమాదం జరిగిన యడల సొంత వ్యక్తులే జైలు పాలు కావాల్సి వస్తుందని హెచ్చరించారు. లైసెన్సు లేనివారు, 18 ఏళ్లకు పైబడని వారు వాహనాన్ని నడపరాదని సూచించారు. అధికంగా ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు,

వివరాలు2లో..

# క్షేమంగా ఇంటికి చేరడమే అరైవ్ అలైవ్ లక్ష్యం

- సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్
- కొండాపూర్ ఆర్టీఓ లో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్



శేరిలింగంపల్లి, జనవరి 16 (ప్రజాజ్యోతి): క్షేమంగా ఇంటికి చేరడమే అరైవ్ అలైవ్ లక్ష్యమని సైబరాబాద్ జాయింట్ సీపీ, ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీ ఎస్,అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఈరోజు కొండాపూర్ లోని ఆర్టీఏ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ లో ముఖ్య అతిథిగా సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్ పాల్గొని హాజరై ప్రసంగించారు. సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ .. 'మీరు సురక్షితంగా ఇంటికి చేరితే మీ కుటుం

వివరాలు 2లో..

## సికింద్రాబాద్ బచావో ఆత్మగౌరవ పరిరక్షణకు శాంతి ర్యాలీ

- 17న నల్లజెండాలతో భారీ ర్యాలీ -- కేటీఆర్ హాజరు
- మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్



వివరాల5లో..

## హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 57వ విడత 'ఫిట్ ఇండియా-సండేస్ ఆన్ సైకిల్ల

- పాల్గొననున్న భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్,
- పారాలింపియన్ దీప్తి జీవంజి, ఇతర ప్రముఖులు
- డిసెంబర్ 2024లో 'ఫిట్ ఇండియా - సండేస్ ఆన్ సైకిల్ల కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ శ్రీ మన్‌సుఖ్ మాండవీయ



వివరాల4లో..

# క్షేమంగా ఇంటికి చేరడమే అరైవ్ అలైవ్ లక్ష్యం

**-సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్**

**-కొండాపూర్ ఆర్టీఓ లో అరైవ్ అలైవ్ క్యాంపెయిన్**






**శేరిలింగంపల్లి, జనవరి 16 (ప్రజాజ్యోతి):** క్షేమంగా ఇంటికి చేరడమే అరైవ్ అలైవ్ లక్ష్యమని సైబరాబాద్ జాయింట్ సీపీ, ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్, ఐపీ ఎస్,అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలను పురస్కరించుకొని ఈరోజు కొండాపూర్ లోని ఆర్టీఏ ఆఫీసులో తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన అరైవ్ అలైవ్ రోడ్ సేఫ్టీ క్యాంపెయిన్ లో ముఖ్య అతిథిగా సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్ పాల్గొని హాజరై ప్రసంగించారు. సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్ మాట్లాడుతూ.. 'మీరు సురక్షితంగా ఇంటికి చేరితే మీ కుటుంబం సంతోషంగా ఉంటుందని,అదే అరైవ్ అలైవ్ ముఖ్య ఉద్దేశమని గుర్తు చేశారు. ఎక్కువగా మానవ తప్పిదాల కారణంగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. అతివేగం,మద్యం సేవించి వాహనాలు నడపడం,రాంగ్ సైడ్ డ్రైవింగ్, మొబైల్ ఫోన్ లో మాట్లాడుతూ డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్ల అనేక కుటుంబాలు తీవ్ర నష్టాన్ని ఎదుర్కొంటున్నాయని పేర్కొన్నారు. గణాంకాలు చూస్తే గుండె జబ్బులు, క్షయ, ఎయిడ్స్, కోవిడ్ వైరస్ కన్నా రోడ్డు ప్రమాదాల్ వల్లే ఎక్కువ మంది చనిపోతున్నారన్నారు. రోడ్డు ప్రమాదాల్లో 18 ఏళ్ల నుంచి 40 ఏళ్ల వయసున్న వారు ఎక్కువగా మృత్యువాతపడుతున్నారని తెలిపారు. ఇంటి పెద్ద మరణంతో వారి మీద ఆధారపడిన కుటుంబాలు, చిన్న పిల్లలు ఇబ్బంది పడుతున్నారు. క్రీడాకారులు, కళాకారులు, వివిధ రంగాల్లోని ప్రముఖ వ్యక్తులు రోడ్డు ప్రమాదాల్లో మరణించడం సమాజానికి,మన దేశానికి తీరని నష్టం అన్నారు. ముఖ్యంగా వాహనదారులు డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడవద్దు. మీరు ఫోన్ లిఫ్ట్ చేయకున్నా మిస్డ్ కాల్స్ ను ఇంటికి వెళ్లి తీరిగ్గా మాట్లాడవచ్చు. ఎమర్జెన్సీ కాకపోతే అవతలి వారు ఒకసారి చేసి వదిలేస్తారు అనే విషయాన్ని గుర్తుంచుకోవాలి. ఎమర్జెన్సీ.. మరీ తప్పదనుకుంటే వాహనాన్ని పక్కకు నిలిపి, జాగ్రత్తగా పార్క్ చేసి ఫోన్ మాట్లాడండి. ముఖ్యంగా ద్విచక్ర వాహనదారులు డ్రైవింగ్ చేస్తూ మొబైల్ ఫోన్ మాట్లాడడం అత్యంత ప్రమాదకరం. ఎందుకంటే బైకర్స్ చేతులతో ఎక్కువ ఆధారపడాల్సి ఉంటుంది. పట్టు తప్పి కిందపడే ప్రమాదముంది. యూ టర్న్ దూరంగా ఉందన్న కారణంతో రాంగ్ రూట్లో డ్రైవ్ చేయడం ప్రమాదం అన్నారు. హైవే పై ప్రయాణించేతప్పుడు కునుకు వస్తే వాహనాన్ని పక్కకు నిలిపి రెస్ట్ తీసుకొని తిరిగి ప్రయాణాన్ని కొనసాగించండం మంచిదన్నారు. ప్రతీ వాహనదారుడు తప్పనిసరిగా హెల్మెట్, సీట్ బెల్ట్ ను ధరించడం,వేగ పరిమితులను పాటించడం వంటి ట్రాఫిక్ నియమ, నిబంధనలను కచ్చితంగా పాటిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని స్పష్టం చేశారు. మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్ మాట్లాడుతూ... అరైవ్ క్యాంపెయిన్ జనవరి 13 నుంచి 24 వరకు రాష్ట్రవ్యాప్తంగా కొనసాగనుంది. రోడ్డు ప్రమాదాల నివారణ, ప్రజల్లో ట్రాఫిక్ నియమాలపై అవగాహన పెంపొందించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమన్నారు. ఓవర్ స్పీడింగ్ ప్రమాదకరమన్నారు. 20 కిలోమీటర్ల స్పీడ్ లిమిట్ ఉన్న దగ్గర 40 కిలోమీటర్ల స్పీడ్, 40 ఉన్న చోట 60 కిలోమీటర్ల వేగం, 100 కిలోమీటర్ల స్పీడ్ వెళ్లడం ప్రమాదాలకు కారణమన్నారు. అనంతరం మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి మాట్లాడుతూ... ప్రతీ ఒక్కరూ ఇంటికి భద్రంగా చేరడం వాహనదారుల ప్రథమ ప్రాధాన్యత కావాలన్నారు. నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం కారణంగా తమకే కాకుండా ఇతరులకు కూడా హాని చేసిన వారవుతారన్నారు. అనంతరం కొండాపూర్ ఆర్టీఓ ఇన్స్పెక్టర్ కృష్ణవేణి మాట్లాడుతూ...వాహనం ఉపయోగించే ముందు, అన్ని అనుమతులు, అవసరమైన పత్రాలు సిద్ధం చేసుకోవడం ముఖ్యమన్నారు. హెల్మెట్ ధరించడం,డ్రైవింగ్ లైసెన్స్ పొందడం అనేవి తప్పనిసరి ప్రాధాన్యత కావాలన్నారు. పిల్లలకు చిన్నప్పటి నుంచే మోటార్ ట్రాన్స్ పోర్ట్ నియమాలు గురించి అవగాహన కల్పించాలని సూచించారు. ఈ సందర్భంగా గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సురేష్ రహదారి భద్రతా ప్రతిజ్ఞ చేయిం చారు. నేను భారతదేశ పౌరుడిగా, మోటారు వాహనాల చట్టంలో పొందుపరచిన రోడ్డు నియమ నిబంధనలను కచ్చితంగా పాటిస్తానని,ఇతరుల శ్రేయస్సును,తోటి రోడ్డు వినియోగదారులను గౌరవిస్తానని,రోడ్డు ప్రమాదాలు జరగకుండా నా కర్తవ్యాలను శ్రద్ధతో, అంతఃకరణశుద్ధితో నిర్వహిస్తానని,రోడ్డుపై ప్రయాణిస్తున్నప్పుడు ట్రాఫిక్ నియమాలను ఎట్టి పరిస్థితుల్లోనూ ఉల్లంఘించనని,ప్రజలందరూ మన రోడ్లపై సురక్షితంగా ప్రయాణించేందుకు నా వంతు సహకారం అందిస్తానని,దృఢసంకల్పంతో ప్రమాణం చేస్తున్నాను. అని ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సైబరాబాద్ జాయింట్ సీపీ ట్రాఫిక్ డాక్టర్ గజరావు భూపాల్,ఐపీఎస్., మాదాపూర్ ట్రాఫిక్ డీసీపీ సాయి మనోహర్, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ చంద్రశేఖర్ రెడ్డి, కొండాపూర్ మోటార్ ట్రాన్స్పోర్ట్ ఇన్ స్పెక్టర్, కిరణ్ కుమార్, కృష్ణ వేణి,గచ్చిబౌలి ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సురేష్,ఆర్టీఓ సిబ్బంది డ్రైవింగ్ లైసెన్స్ పరీక్షలకు హాజరైన అభ్యర్థులు సుమారు 200 మంది హాజరయ్యారు.

# ఒకరి నిర్లక్ష్యం మరొకరి కుటుంబానికి శాపం కాకూడదు!

**మర్డర్ కేసుల కంటే యాక్సిడెంట్ కేసులే ఎక్కువ**

**మీకు చలానా వచ్చిందంటే ప్రమాదానికి దగ్గర ఉన్నట్టే**

**విస్తృతస్థాయిలో జాతీయ రోడ్డు భద్రతా మహోత్సవాలు**




**మేడ్చల్, జనవరి 16 (ప్రజాజ్యోతి)** వాహనానికి సంబంధించిన చలానా మీపై విధించబడిందంటే మీరు ప్రమాదానికి దగ్గరలో ఉన్నట్టేనని పోలీసు అధికారులు అన్నారు. జాతీయ రోడ్డు భద్రత మహోత్సవాలలో భాగంగా మేడ్చల్ సర్కిల్ కార్యాలయంలో శుక్రవారం 'అరైవ్ అలైవ్జ 2026 పేరిట రోడ్డు భద్రతపై ప్రత్యేక అవగాహన కార్యక్రమాన్ని స్థానిక మేడ్చల్ ప్రజల కోసం నిర్వహించారు. ఈ సందర్భంగా మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి కడారు వెంకటరెడ్డి మాట్లాడుతూ.. 2025 లెక్కల ప్రకారం తెలంగాణ రాష్ట్రంలో 9 వందలకు తక్కువ మర్డర్ కేసులు ఉండగా, రోడ్డు ప్రమాదాల కేసులు 8 వేలకు ఎక్కువగా ఉన్నాయని అన్నారు. 18 ఏళ్లు నిండకముందు పిల్లలకు వాహనాన్ని నడిపేందుకు ఇస్తే ప్రమాదం జరిగిన యడల సొంత వ్యక్తులే జైలు పాలు కావాల్సి వస్తుందని హెచ్చరించారు. లైసెన్సు లేనివారు, 18 ఏళ్లకు పైబడని వారు వాహనాన్ని నడపరాదని సూచించారు. అధికంగా ప్రమాదాలలో ద్విచక్ర వాహనదారులు, పాదాచారులే ఎక్కువగా మృతి చెందుతున్నారని ఈ సందర్భంగా తెలియజేశారు. పోలీసులు ప్రజల క్షేమాన్ని కోరుకుంటారు కాబట్టే బాధ్యతగా వ్యవహరించాలనే ఉద్దేశంతో చలానా విధిస్తే జరిగిన తప్పును పునరావృతం కాకుండా నడుచుకుంటారనే చలానాలు వేస్తామని పేర్కొన్నారు. పాదాచారులు రోడ్డు దాటే సమయంలో జీబ్రా క్రాసింగ్ ఉన్నచోటే రోడ్డు దాటాలని, వాహనదారులు మద్యం సేవించకుండా, హెల్మెట్ ధరించి ట్రాఫిక్ నిబంధనలు పాటించాలన్నారు. ప్రమాదంలో కుటుంబ పెద్ద లేదా ముఖ్య వ్యక్తి మృతి చెందితే కుటుంబం మొత్తం చిన్నా భిన్నం అవుతుందని తెలియజేశారు. కావున వాహనదారులు రోడ్డుపై ప్రయాణించే ముందు తగిన జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు, భార్య పిల్లలను దృష్టిలో ఉంచుకొని ప్రయాణించాలని చెప్పారు. కార్యక్రమంలో పాల్గొన్న ప్రజల చేత అధికారులు నిబంధనలు పాటించాలని ప్రతిజ్ఞ చేయించారు. కార్యక్రమంలో మేడ్చల్ ట్రాఫిక్ ఏసిపి కడారు వెంకట్ రెడ్డి, ఏసిపి శంకర్ రెడ్డి, మేడ్చల్ సర్కిల్ డిప్యూటీ కమిషనర్ సుధంశు, తహసిల్దార్ భూపాల్, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, మేడ్చల్ సిఐ సత్యనారాయణ, సబ్ ఇన్స్పెక్టర్లు అనిత, రమేష్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు..

## గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేయండి గంధం సత్యనారాయణ జ్ఞాపకార్థం బోర్ వేయించిన కుమారులు అభినందనీయం ఎలిగంటి మధుసూదన్ రెడ్డి



**షాబాద్ జనవరి 16(ప్రజా జ్యోతి)** షాబాద్ మాజీ ఉపసర్పంచ్ కీర్తిశేషులు గంధం సత్యనారాయణ జ్ఞాపకార్థం వారి కుమారులు గంధం శ్రీనివాస్ ,హరీశ్వర్ ,గౌరీశ్వర్ మంచినీటి బోరు వేయించిన సందర్భంగా ఈ యొక్క కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఏలుగంటి మధుసూదనరెడ్డి మండల నాయకులతో కలిసి పాల్గొన్నారు.

## సికింద్రాబాద్ ఉనికిని కాపాడుకుందాం

**17న శాంతి ర్యాలీని జయప్రదం చేయాలి**

**- ఎమ్మెల్యే తీగుల్ల పద్మారావు గౌడ్**



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 16 (ప్రజా జ్యోతి):** సికిం ద్రాబాద్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు, అడ్డగుట్ట, మెట్టుగూడ, తార్నాక, సీతాఫలవ ౦ం డీ, బౌద్ధనగర్ మున్సిపల్ డివిజన్ల బీ.ఆర్.ఎస్. నాయకులు, మహిళా నేతలు, ఉద్య మకారులు, వివిధ పోలింగ్ బూత్ కమిటీల ప్రతినిధులు ఈ నెల 17వ తేదీన నిర్వహిం చనున్న శాంతి ర్యాలీని జయప్రదం చేయాలని సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ పిలుపునిచ్చారు. ప్రాచీనమైన సికింద్రాబాద్ ప్రాంతం అస్తిత్వాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా సికింద్రాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలనే డిమాండ్‌తో ఈ శాంతి ర్యాలీ నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ నెల 17న ఉదయం 9.30 గంటలకు ప్రతి ఒక్కరూ సికింద్రాబాద్ చేరుకుని, క్లాక్ టవర్ నుంచి పాట్నీ, ప్యారడైస్, ఎం.జీ. రోడ్డు వరకు నిర్వహించే ర్యాలీలో పాల్గొని సికింద్రాబాద్ ఉనికిని చాటేందుకు సహకరించాలని కోరారు. సికింద్రాబాద్ ప్రజల హక్కులు, చారిత్రక గుర్తింపును కాపాడుకునే ఈ ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజలు ఐక్యంగా పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# దండు వెంకటేశం గుప్తా జ్ఞాపకాలు మరువలేనివి ఆయన క్రీడాల పట్ల ఎంతో ఉత్సాహం చూపించేవాడు

**- గ్రంథాలయ చైర్మన్ ఎలుగంటి మధుసూదన్ రెడ్డి**

**షాబాద్ జనవరి 16 (ప్రజాజ్యోతి)** ఈరోజు షాబాద్ మండల కేంద్రంలో ఐవీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో షాబాద్ ఉపసర్పంచ్ రాహుల్ గుప్త గత ఆరు రోజులుగా షాబాద్ ప్రభుత్వ మైదానంలో సంక్రాంతి పండుగ సందర్భంగా నిర్వహించిన సంక్రాంతి ప్రీమియర్ లీగ్-2 క్రికెట్ పోటీల్లో ముఖ్యఅతిథిగా పాల్గొని విజేతలకు బహుమతులు అందజేసిన రంగారెడ్డి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఎలగంటి మధుసూదన్ రెడ్డి ఈ కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ వైస్ చైర్మన్ కావాలి చంద్రశేఖర్ , షాబాద్ సర్పంచ్ గుండాల అశోక్,అంతారం సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, చందనవెల్లి సర్పంచ్ నవనీత స్వామి, నాగర్ గూడ సర్పంచ్ స్వరూప మహేందర్, తాళ్లపల్లి సర్పంచ్ మాణిక్యం, హైతాబాద్ సర్పంచ్ శాంతమ్మ యాదయ్య, మాజీ ఎంపిటిసి సతీష్, నాయకులు రవీందర్ నాయక్, సంజీవరెడ్డి, సుభాష్ రెడ్డి, శ్రీనివాస్, గౌరీశ్వర్, రఫిక్, దయాకర్, సూర్య, శేఖర్, ప్రభాకర్ రెడ్డి, కృష్ణారెడ్డి, విష్ణువర్ధన్ రెడ్డి, చంద్రపాల్, మహేందర్ రెడ్డి, రాజు, పార్టీ కార్యకర్తలు, క్రీడాకారుడు పాల్గొన్నారు..



# ఎమ్మెల్యే పద్మారావు గౌడ్‌కు సంక్రాంతి శుభాకాంక్షలు

**-- కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ**



**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 16 (ప్రజా జ్యోతి):** కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ సికింద్రాబాద్ శాసనసభ్యులు, మాజీ డిప్యూటీ స్పీకర్ తీగుల్ల పద్మారావు గౌడ్ను ఆయన క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా శుక్రవారం కలసి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా డాక్టర్ సామల హేమ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రజలందరూ సుఖసంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. ప్రజల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు నోముల ప్రకాష్, రాజా సుందర్, శేఖర్, చంద్రశేఖర్, రవి తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తాం

**- రంగారెడ్డి జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్**



**చేవెళ్ల జనవరి 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి జెండా ఎగురవేస్తామని రంగారెడ్డి జిల్లా బీజేపీ మహిళా మోర్చా కార్యదర్శి గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు. శుక్రవారం ఆమె విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ..ఇటీవల మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బీజేపీ బాంబే మున్సిపల్ కార్పొరేషన్, పూణే మున్సిపల్ కార్పొరేషన్, నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ సహా పలు మున్సిపల్ కార్పొరేషన్లలో ఘన విజయం సాధించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ విజయాలు దేశవ్యాప్తంగా బీజేపీపై ప్రజల విశ్వాసాన్ని ప్రతిబింబిస్తున్నాయని అన్నారు. అదే స్ఫూర్తితో రానున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో కూడా బీజేపీ తన సత్తా చాటుతుందని తెలిపారు. చేవెళ్ల గడ్డపై బీజేపీ పార్టీకి ప్రజల మద్దతు పెరుగుతోందని, చేవెళ్ల మున్సిపల్ ఎన్నికల్లో అత్యధిక స్థానాలు గెలుచుకొని చేవెళ్ల మున్సిపాలిటీని కైవసం చేసుకుంటామని గౌండ్ల కావ్య కృష్ణ గౌడ్ ధీమా వ్యక్తం చేశారు.

# అన్నప్రసాదం విస్తరణకు విశేష స్పందన



**మేడ్చల్, జనవరి 16 (ప్రజాజ్యోతి)** మేడ్చల్ మాజీ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ నిర్వహించిన అన్నప్రసాద వితరణకు విశేష స్పందన లభించింది. మేడ్చల్ జిల్లా ఎల్లంపేట్ మున్సిపాలిటీ పరిధి ఘనపూర్ గుట్టపై ఉన్న శ్రీశ్రీశ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామివారి వార్షిక జాతర మహోత్సవంలో భాగంగా శుక్రవారం మాజీ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ ఆధ్వర్యంలో అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో దాదాపు పదివేల మంది పాల్గొని భోజనాలు చేశారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ పాల్గొని మాట్లాడుతూఎప్రతి సంవత్సరం మాదిరిగా ఈ సంవత్సరం సైతం శ్రీశ్రీశ్రీ క్షేత్రగిరి వెంకటేశ్వర స్వామి జాతరలో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. ప్రతి సంవత్సరం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. గత 25 సంవత్సరాల నుంచి ఈ జాతరలో మేమే అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తూ వస్తున్నామని, తన తండ్రి అయిన మాజీ సర్పంచ్ చిలుక రాజు అన్నదానం చేసేవారని ఆయన దారిలో తాను సైతం చేస్తున్నానని మాజీ కౌన్సిలర్ రామన్నగారి మణికంఠ గౌడ్ తెలిపారు.

## వారం రోజులుగా హస్తినాపురంలో

# తెరుచుకోని రేషన్ దుకాణాలు

**రేషన్ దుకాణాల చుట్టూ ప్రదక్షిణలు చేస్తున్న నిరుపేదలు**

**పండగ పూట ఆకలితో అలమటించిన నిరుపేదలు**

**రేషన్ డీలర్ల తీరుపై మండిపడ్డ హస్తినాపురం డివిజన్ బారాస పార్టీ అధ్యక్షుడు అందోజు సత్యం చారి**



**అబ్దుల్లాపూర్ మెట్టు జనవరి 16 (ప్రజాజ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం నిరుపేదల కోసం రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ చేస్తోందని ప్రచారం తప్ప ఆచరణలో అమలుకు నోచుకోవడం లేదని హస్తినాపురం డివిజన్ బారాస పార్టీ అధ్యక్షుడు ఆందోజు సత్యం చారి ఆగ్రహం వ్యక్తం చేశారు. సంక్రాంతి పండుగ వేళ హస్తినాపురం డివిజన్ పరిధిలో గల పలు కాలనీలో నివసిస్తున్న పేద ప్రజలు పండగ పూట పస్తులతో కాలం వెళ్ళదీస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండాల్సిన చౌక ధరల దుకాణాలు( రేషన్ షాపులు)గత వారం రోజులుగా తెరుచుకోకపోవడంతో రేషన్ బియ్యం కోసం నిరుపేదలు రేషన్ దుకాణాల వద్దకు నిత్యం వెళ్లి అక్కడ రేషన్ దుకాణాలు మూసి ఉండడంతో పడిగాపులు కాసి వెనుదిరుగుతున్నారు. పనులు మానుకొని బియ్యం కోసం రేషన్ షాపుల చుట్టూ ప్రదక్షణలు చేయడమే పేదలకు పనిగా మారిందన్నారు. మూడు నాలుగు రోజుల పాటు తూతూ మంత్రంగా రేషన్ బియ్యం ఇచ్చి స్టాక్ అయిపోయింది అంటూ చేతులు దులుపుకుంటున్నారని, మిగిలిన బియ్యం బ్లాక్ మార్కెట్ కు తరలిస్తున్నారా అనే అనుమానాన్ని ఆయన వ్యక్తం చేస్తూ ప్రజా పాలన అంటే ఇదేనా అంటూ ఆయన ప్రశ్నిస్తున్నారు. 6 గ్యారంటీలను ఆటకెక్కించిన కాంగ్రెస్ ప్రభుత్వం నిరుపేదలకు రేషన్ దుకాణాల ద్వారా సన్నబియ్యం అందించడంలో పూర్తిగా విఫలమైందన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రేషన్ దుకాణాల ద్వారా నిరుపేదలందరికీ సకాలంలో రేషన్ బియ్యాన్ని పంపిణీ చేసేలా చర్యలు తీసుకోవాలని అందోజు సత్యం చారి డిమాండ్ చేశారు.

# ఐఐఐటీ హైదరాబాద్ ఆన్‌లైన్ మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ డేటా సైన్స్ ప్రారంభం

**- యూజీసీ ఆమోదం పొందిన, ఉద్యోగుల్లో ఉన్నవారికి అనుకూలమైన పూర్తిస్థాయి ఆన్‌లైన్ ప్రోగ్రామ్**

**శేరిలింగంపల్లి, జనవరి 16 (ప్రజాజ్యోతి):** ఇంటర్నేషనల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ హైదరాబాద్ కు చెందిన డివిజన్ ఆఫ్ ఫ్లెక్సిబుల్ లెర్నింగ్ (డిఎల్ఎఫ్), ఆన్‌లైన్ డిగ్రీ ప్రోగ్రామ్ రెండో ఎడిషన్‌గా మాస్టర్ ఆఫ్ సైన్స్ ఇన్ డేటా సైన్స్ ను ప్రారంభిస్తోంది. ఈ రెండు సంవత్సరాల యూజీసీ ఆమోదం పొందిన మాస్టర్స్ ప్రోగ్రామ్, డేటా సైన్స్‌లో గట్టి అకడమిక్ శిక్షణను అందించడంతో పాటు పూర్తిగా ఆన్‌లైన్ విధానంలో సౌలభ్యాన్ని కల్పిస్తుంది. క్యాంపస్‌కు హాజరు కాలేని ఉద్యోగులు మరియు ఇతర అభ్యాసకుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రూపొందించిన ఈ కోర్సు, వారి వృత్తి జీవితానికి అంతరాయం కలగకుండా నైపుణ్యాలను మెరుగుపరుచుకునే అవకాశాన్ని ఇస్తుంది. ఈ ప్రోగ్రామ్‌లో చేరిన విద్యార్థులు గరిష్టంగా 4 సంవత్సరాల లోపు డిగ్రీ పూర్తిచేసుకునే సౌలభ్యాన్ని కూడా కల్పించారు. సాంప్రదాయ ప్రోగ్రామ్‌లకు భిన్నంగా, ఈ ఆన్‌లైన్ ఎంఎస్‌సి. డేటా సైన్స్ కోర్సుకు ప్రవేశ పరీక్ష అవసరం లేదు. దీని ద్వారా విభిన్న నేపథ్యాల నుంచి ప్రతిభావంతులైన అభ్యాసకులకు అవకాశాలు అందుబాటులోకి వస్తాయి. పాఠ్యక్రమం బలమైన సిద్ధాంత జ్ఞానంతో పాటు వాస్తవ ప్రపంచ అనువర్తనాలను సమన్వయం చేస్తూ, వేగంగా అభివృద్ధి చెందుతున్న డేటా సైన్స్ రంగంలో ఉన్నత స్థాయి ఉద్యోగాలకు విద్యార్థులను సిద్ధం చేస్తుంది. డేటా సైన్స్‌లో అందుబాటులో ఉండే, నాణ్యమైన విద్యకు పెరుగుతున్న డిమాండ్‌కు స్పందనగా ఈ ప్రోగ్రామ్‌ను ప్రారంభించాం, అని ఐ ఐ టి హైదరాబాద్ డివిజన్ ఆఫ్ ఫ్లెక్సిబుల్ లెర్నింగ్ అసోసియేట్ డీన్ ప్రొఫెసర్ వెంకటేష్ చొప్పెల్లా తెలిపారు. ప్రాంతం లేదా కఠినమైన షెడ్యూల్‌ల వంటి అడ్డంకులు లేకుండా, ప్రపంచంలోనే వేగంగా ఎదుగుతున్న రంగాల్లో ఒకటైన డేటా సైన్స్‌లో అభ్యాసకులు ప్రతిభ కనబరచేలా చేయడమే మా లక్ష్యం. ఈ కొత్త ఆన్‌లైన్ మాస్టర్స్ ప్రోగ్రామ్‌పై స్పందిస్తూ, ఐఐఐటి హైదరాబాద్ డైరెక్టర్ ప్రొఫెసర్ సందీప్ కె. శుక్లా మాట్లాడుతూ... ఐ ఐ ఐ టి హైదరాబాద్ యొక్క యూజీసీ ఆమోదం పొందిన డేటా సైన్స్ మాస్టర్స్ డిగ్రీ ప్రోగ్రామ్ ద్వారా భారతదేశం అంతటా మాత్రమే కాకుండా ప్రపంచవ్యాప్తంగా ఉన్న విద్యార్థులు డేటా సైన్స్‌లో నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుని, పరిశోధనలో గానీ, తమ ఉద్యోగాల్లో గానీ సమర్థవంతంగా పనిచేయగలుగుతారు. ఇది ఇటీవల ప్రారంభించిన ప్రోగ్రామ్ కాగా, యూజీసీ ఆమోదం పొందింది మరియు దీనిని పూర్తి చేసిన వారికి ఇతర మాస్టర్స్ డిగ్రీలతో సమాన గుర్తింపు లభిస్తుంది. ఈ ప్రోగ్రామ్‌కు దరఖాస్తులు ఫిబ్రవరి 12, 2026 వరకు స్వీకరిస్తారు. దరఖాస్తు ఫీజు లేదు. తరగతులు ఏప్రిల్ 6, 2026 నుంచి ప్రారంభమవుతాయి.

# పరేడ్ గ్రౌండ్స్‌లో అట్టహాసంగా ముగిసిన అంతర్జాతీయ కైట్ స్వీట్ ఫెస్టివల్ -- 2026

**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 16. (ప్రజాజ్యోతి):** తెలంగాణ రాష్ట్ర పర్యాటక శాఖ ఆధ్వర్యంలో గత మూడు రోజులుగా సికింద్రాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్స్లో కన్నుల పండువగా నిర్వహించిన అంతర్జాతీయ కైట్ మరియు స్వీట్ ఫెస్టివల్ -- 2026 గురువారం ఘనంగా ముగిసింది. సంక్రాంతి పండుగ సందర్భంగా ఏర్పాటు చేసిన ఈ వేడుకలకు నగరవాసులు లక్షలాదిగా తరలివచ్చారు. ఈ ఏడాది కైట్ ఫెస్టివల్‌లో పాల్గొనేందుకు ఫ్రాన్స్, శ్రీలంక, జపాన్, కొరియా, వియత్నాం, అల్జీరియా సహా పలు దేశాల నుంచి 40 మందికి పైగా అంతర్జాతీయ గాలిపటాల కళాకారులు పాల్గొన్నారు. వీరితో పాటు దేశంలోని వివిధ రాష్ట్రాల నుంచి వచ్చిన వృత్తిపరమైన కైట్ ఫ్లైయర్స్ తమ అద్భుత విన్యాసాలతో సందర్శకులను ఆకట్టుకున్నారు. ఎలియన్, వందేమాతరం, తిమింగలం ఆకృతుల గాలిపటాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. రాత్రి వేళల్లో ఎగురవేసిన ఎల్ఈడీ గాలిపటాలు ఆకాశాన్ని రంగుల వెలుగులతో ముస్తాబు చేశాయి. సుమారు 60కి పైగా స్టాల్స్‌తో ఏర్పాటు చేసిన స్వీట్ ఫెస్టివల్‌లో బెంగాల్, కేరళ, బీహార్, గోవా రాష్ట్రాల సాంప్రదాయ మిఠాయిలతో పాటు తెలంగాణ పిండివంటలు సందర్శకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. దీనితో పాటు నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు మరింత శోభను చేకూర్చాయి. కైట్ ఫ్లైయర్స్‌ను టీజీటిడీసీ ఎండీ క్రాంతి వల్లూరు అభినందించి జ్ఞాపికలతో సత్కరించారు. అలాగే వీకెండ్ వండర్స్ కాంటెస్ట్ విజేతలకు వేదికపై ప్రైజ్ మనీ అందజేశారు. ముగింపు రోజు గురువారం సెలవు దినం కావడంతో పరేడ్ గ్రౌండ్స్ జనసందోహంతో నిండిపోయింది. రంగురంగుల గాలిపటాలతో సికింద్రాబాద్ ఆకాశం ఇంద్రధనస్సును తలపించింది. ఈ కార్యక్రమం అనంతరం జనవరి 16 నుంచి 18 వరకు నిర్వహించనున్న హాట్ ఎయిర్ బెలూన్ ఫెస్టివల్‌పై, అలాగే జనవరి 16న పరేడ్ గ్రౌండ్స్‌లో జరగనున్న సింగర్ మంగ్లీ లైవ్ కాన్సర్ట్‌పై పర్యాటకులు విశేష ఆసక్తి చూపిస్తున్నారు.





# హైదరాబాద్‌లోని గచ్చిబౌలిలో 57వ విడత 'ఫిట్ ఇండియా- సండేస్ ఆన్ సైకిల్ల

**పాల్గొననున్న భారత బ్యాడ్మింటన్ దిగ్గజం పుల్లెల గోపీచంద్, పారాలింపియన్ దీప్తి జీవంజి, ఇతర ప్రముఖులు**

**డిసెంబర్ 2024లో 'ఫిట్ ఇండియా - సండేస్ ఆన్ సైకిల్ల కార్యక్రమాన్ని ప్రారంభించిన కేంద్ర క్రీడా శాఖ మంత్రి డాక్టర్ శ్రీ మన్‌సుఖ్ మాండవీయ**



హైదరాబాద్, 2026 జనవరి 16: శారీరక ధృడత్వం, ఏకాగ్రత, సామాజిక భాగస్వామ్యం అనే వినూత్న కలయికతో ఈ ఆదివారం జరగనున్న 57వ విడత 'ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిల్లకు ఆతిథ్యం ఇచ్చేందుకు హైదరాబాద్ నగరం సిద్ధమైంది. ఆధ్యాత్మిక, ఆరోగ్య సంరక్షణ విషయంలో ఈ కార్యక్రమానికి ఉన్న ప్రత్యేకతను తెలియజేస్తూ రంగారెడ్డి జిల్లా చేగూరు గ్రామం సమీపంలోని కన్హా శాంతి వనం ప్రాంగణంలో అంతర్జాతీయ ప్రధాన కార్యాలయం కలిగిన హార్ట్‌ఫుల్‌నెస్ సంస్థ ఈ కార్యక్రమంతో జతకలిసింది.

డిసెంబర్ 2024లో యువజన వ్యవహారాలు, క్రీడల శాఖ మంత్రి డాక్టర్ శ్రీ మన్సుఖ్ మాండవియా ప్రారంభించిన ఈ 'ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిల్ల.. శారీరక దృఢత్వం, స్వచ్ఛమైన వాతావరణం, సుస్థిరతను ప్రోత్సహించే ఒక 'ప్రజా ఉద్యమం'గా మారింది. ఈ ఉద్యమంలో దేశవ్యాప్తంగా 2 లక్షలకు పైగా ప్రదేశాలలో 22 లక్షల కంటే ఎక్కువ మంది భాగస్వాములయ్యారు. ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్ణ కార్యక్రమంలో పదేపదే ఈ కార్యక్రమం గురించి ప్రస్తావించారు. ఈ ఉద్యమం ద్వారా భారత్.. ఆరోగ్యాన్ని దినచర్యతో, శ్రమను క్రమశిక్షణతో, వ్యక్తిగత శ్రేయస్సును దేశ శ్రేయస్సుతో సమతుల్యం చేయడం నేర్చుకుంటోందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమం స్థూలకాయంపై పోరాటం, కాలుష్యానికి పరిష్కారం అనే రెండు ముఖ్యమైన అంశాలపై పనిచేస్తూ ప్రజలకు కర్బన ఉద్గారాలను తగ్గిస్తూనే ఆరోగ్యంగా ఉండటానికి ఒక సులభమైన, ఆహ్లాదకరమైన మార్గాన్ని అందిస్తుంది. 'ఫిట్ ఇండియా – సండేస్ ఆన్ సైకిల్ల 57వ విడతలో భారత మాజీ బ్యాడ్మింటన్ క్రీడాకారుడు పుల్లెల గోపీచంద్‌తో పాటు పారిస్ 2024 పారాలింపిక్ కాంస్య పతక విజేత – అర్జున అవార్డు గ్రహీత (2025)– ప్రపంచ రికార్డు సాధించిన దీప్తి జీవంజి, ఇతర అథ్లెట్లు పాల్గొననున్నారు. ఆసియా జూనియర్, ఆసియా 'యూ20' ఛాంపియన్‌షిప్‌లలో డబుల్ ఆసియా రిలే మెడలిస్ట్ అయిన స్ప్రింటర్ వీ. హిమ తేజ.. ఆసియా యూత్ ఛాంపియన్‌షిప్‌లో 2000 మీటర్ల స్టీపుల్‌చేజ్‌లో ఐదో స్థానంలో నిలిచిన మిడిల్ డిస్టెన్స్ రన్నర్ సల్లా మహేష్.. దక్షిణాసియా ఛాంపియన్‌షిప్ వెండి పతక విజేత, వరల్డ్ యూనివర్సిటీ గేమ్స్‌లో భారతదేశానికి ప్రాతినిధ్యం వహించిన ఎండ్యూరెన్స్ స్పెషలిస్ట్ మోహిత్ చౌదరి ఈ కార్యక్రమానికి మరింత ఆకర్షణను తీసుకురానున్నారు. వీరితో పాటు దక్షిణాసియా ఛాంపియన్‌షిప్‌లో 800 మీటర్ల పరుగులో కాంస్య పతక విజేత, వరల్డ్ జూనియర్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఎం. వెంకట్రామ రెడ్డి.. ఆసియా యూత్ గేమ్స్‌లో హైజంప్‌లో పోటీపడిన యశ్విత పొతనపల్లి.. ఏయూ ఐఎస్‌బీఏఎం వంర్ల్డ్ ఛాంపియన్‌షిప్‌లో పాల్గొన్న ఎం. ఉమా కూడా ఈ కార్యక్రమానికి హాజరుకానున్నారు. క్రీడల్లో రాణించేందుకు, రోజువారీ జీవితానికి శారీరక దృఢత్వం, క్రమశిక్షణ, చురుకైన జీవనశైలికి సాధారణ పునాదులు అనే సందేశాన్ని వీరు బలపరచనున్నారు. ఇది సైక్లింగ్ ఉద్యమానికి పోటీతత్వ శక్తి, స్ఫూర్తిని అందిస్తుంది. ఫిట్ ఇండియా ఛాంపియన్లు, అంబాసిడర్లు కూడా సైక్లింగ్ మార్గ మధ్యలో ప్రజలతో కలిసి పాల్గొంటూ అన్ని వయసుల వారిని ఉత్తేజపరుస్తారు. సైక్లింగ్‌తో పాటు యోగా, జుంబా, టగ్–ఆఫ్–వార్, రోప్ స్కిప్పింగ్, ఇతర శారీరక కార్యకలాపాలు కూడా సమాంతరంగా జరగనున్నాయి.

శారీరక ధృడత్వాన్ని దైనందిన జీవితంలో ఒక అంతర్భాగంగా మార్చాలనే ఉద్దేశ్యంతో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ.. 2019 ఆగస్టు 29న 'ఫిట్ ఇండియా' కార్యక్రమాన్ని ప్రారంభించారు. ప్రజల ప్రవర్తనలో మార్పులు తీసుకురావడం, శారీరక శ్రమతో కూడిన జీవనశైలి వైపు మళ్లించటం అనేవి ఈ కార్యక్రమ ప్రధాన లక్ష్యం.

ఫిట్ ఇండియా సండేస్ ఆన్ సైకిల్ – హైదరాబాద్ వివరాలు:లి తేదీ: జనవరి 18, 2026 (ఆదివారం)లి మీడియా రిపోర్టింగ్ సమయం: ఉదయం 7 గంటలకు

లి వేదిక: గచ్చిబౌలి స్టేడియం

# మన్మర్రి ప్రీమియర్ లీగ్ సీజన్--2 విజేత రాయల్ వారియర్స్ జట్టు





**చేవెళ్ల జనవరి 16(ప్రజా జ్యోతి):** చేవెళ్ల నియోజకవర్గం షాబాద్ మండలం మన్మర్రి గ్రామంలో నిర్వహించిన మన్మర్రి ప్రీమియర్ లీగ్ (ఎంపిఎల్) సీజన్--2 క్రికెట్ టోర్నమెంట్ విజయవంతంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొత్తం 8 జట్లు పాల్గొనగా, ఫైనల్‌లో రాయల్ వారియర్స్ జట్టు టీమ్ బట్టర్ ఫ్లై జట్టుపై విజయం సాధించి మన్మర్రి ప్రీమియర్ లీగ్ సీజన్--2 విజేతగా నిలిచింది. ఫైనల్ మ్యాచ్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచిన భాను ప్రకాశ్ కు ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డు లభించింది. ఈ సందర్భంగా రాయల్ వారియర్స్ జట్టు కెప్టెన్ భాను ప్రకాశ్ మాట్లాడుతూ.. ఎంపిఎల్ సీజన్--2లో విజయం సాధించడం చాలా సంతోషంగా ఉందని, జట్టు సభ్యుల సమిష్టి కృషితోనే ఈ గెలుపు సాధ్యమైందని అన్నారు. గ్రామ సర్పంచ్ లాలపేట బందన్న మాట్లాడుతూ.. క్రీడలతో శారీరక దృఢత్వం మానసిక ఉల్లాసం పెంపొందుతాయన్నారు. ప్రతి సంవ త్సరం మన్మర్రి ప్రీమియర్ లీగ్ టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. ప్రతిభ కనబరిచిన క్రీడాకారులు మండల, జిల్లా స్థాయిలో కూడా రాణించాలని ఆకాంక్షించారు. 8 జట్లకు జెర్సీలను స్పాన్సర్ చేసిన దాత మధుకర్ రెడ్డి మాట్లాడుతూ.. యువకులు క్రీడలతో పాటు అన్ని రంగాల్లో రాణించాలని, వారి అభివృద్ధికి తనవంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని తెలిపారు. ట్రోఫీలను అందించిన దాత శ్రీహర్ష మాట్లాడుతూ. తన తండ్రి రాజా పంతులు జ్ఞావ కార్థంగా ట్రోఫీలను అందించామని చెప్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు నర్సింలు గౌడ్, శ్రీధర్ రెడ్డి, అంజయ్య, వెంకటేష్ గౌడ్, బంధయ్య, రామచంద్రయ్య, వెంకట రమణ పంతులు, సురేష్ గౌడ్, చందు, వార్డు సభ్యులు రాజు, వెంకటేష్, నరేష్, జంగయ్య, సీనియర్ క్రీడాకారులు రామకృష్ణ, సతీష్, షగంటి యాదయ్య, అంతరం రామ్ చందర్, రాజలింగం, నగేష్ మరియు పలువురు క్రీడాకారులు పాల్గొన్నారు.

# శారీరక ఆరోగ్యం మరియు క్రమశిక్షణ క్రీడాలతోనే సాధ్యం

**- ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి**

**- ముగిసిన ఎంపియల్ ప్రీమియర్ లీగ్ సీజన్-10**

**- క్రీడాకారులకు బహుమతులు అందించిన ఎమ్మెల్సి నవీన్ రెడ్డి**



**నందిగామ, జనవరి 16(ప్రజాజ్యోతి):** క్రీడలు శరీరాన్ని దృఢంగా ఉంచడమే కాకుండా రోగనిరోధక శక్తిని పెంచుతాయని అనేక జబ్బులను దూరం చేస్తాయని,క్రీడాకారులలో క్రమశిక్షణ నైతిక విలువలను పెంపొందించడానికి దోహదపడతాయని ఉమ్మడి పాలమూరు ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి అన్నారు.నందిగామ మండలంలోని మామిడిపల్లి గ్రామంలో నిర్వహించిన ఎంపియల్ లీగ్ సీజన్ 10 ముగింపు కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్సీ నవీన్ రెడ్డి హాజరై క్రీడాకారులకు బహుమతులు అందజేశారు. విన్నర్ గా మొదల్లగుడ టీం మరియు రన్నర్ గా మజీద్ మామిడిపల్లి టీంలు నిలిచాయి. ఈ కార్యక్రమంలో మామిడిపల్లి సర్పంచ్ మోత్కూరి హనుమంత్ రెడ్డి,వీర్లపల్లి సర్పంచ్ చిందం పాండు,మామిడిపల్లి ఉపసర్పంచ్ మామిలపల్లి రాజు,మామిడిపల్లి మాజీ సర్పంచ్ కవితశ్రీనివాస్,వీర్లపల్లి మాజీ సర్పంచ్ సుధాకర్ గౌడ్,బీఆర్ఎస్ నాయకులు రఘుపతి రెడ్డి,సత్య సత్యనారాయణ,వెంకటేశ్వర్ రెడ్డి సంగయ్య గౌడ్,వార్డు మెంబెర్స్ సమీరాఆశ్రవ,ప్రభు,ఆలూరి శ్రీపాల్ రెడ్డి,శ్రీకాంత్,ఉషామహేశ్వర్ రెడ్డి,ప్రభాకర్,అనితఅశోక్,మమత కిరణ్ గౌడ్,మరియు గ్రామ పెద్దలు,ఆర్గనైసర్స్,యువ నాయకులు,క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.



# యువత క్రీడల్లో రాణించాలి

**- కౌకుంట్ల గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ బచ్చంగారి నాగేశ్వర్ రెడ్డి**

**- సంక్రాంతి సందర్భంగా తండ్రి జ్ఞాపకార్థం క్రికెట్ టోర్నమెంట్ నిర్వహణ**




**చేవెళ్ల జనవరి 16(ప్రజా జ్యోతి):** గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలని కౌకుంట్ల గ్రామ కంటెస్టెంట్ సర్పంచ్ బచ్చంగారి నాగేశ్వర్ రెడ్డి అన్నారు. సంక్రాంతి పండుగ సందర్భంగా చేవెళ్ల మండలం కౌకుంట్ల గ్రామంలో తన తండ్రి మాజీ సర్పంచ్ దశరథ రెడ్డి జ్ఞాపకార్థం రెండు రోజుల క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించారు. ఈ టోర్నమెంట్లో మొత్తం 5 జట్లు పాల్గొనగా ఫైనల్ లో పొంగల్ 11 జట్టు రాయల్ కింగ్స్ జట్టు తలపడగా పొంగల్ 11 జట్టు విజేతగా నిలిచింది. గెలుపొందిన జట్టుకు బచ్చంగారి నాగేశ్వర్ రెడ్డి10 వేలు, రన్నర్ ఆఫ్ జట్టుకు 6 వేలు ప్రైజ్ మనీ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గ్రామీణ ప్రాంత యువత క్రీడల్లో రాణించాలన్నారు. గ్రామీణ క్రీడాకారుల ప్రతిభను గుర్తించేందుకే క్రికెట్ టోర్నమెంట్ను నిర్వహించామన్నారు. క్రీడలతో మానసిక ఆరోగ్యం శారీరక దృఢత్వం పెంపొందుతుందన్నారు. యువత చెడు అలవాట్లకు దూరంగా ఉండి క్రీడల్లో రాణించాలన్నారు. గెలుపొందిన జట్టుకు అభినందనలు తెలిపారు. క్రీడల్లో గెలుపోటములు సహజమని అన్నారు. ఫైనల్ మ్యాచ్ లో మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ నారెగూడెం ఆంజనేయులు, మ్యాన్ ఆఫ్ ది సిరీస్ జైదుపల్లి మాణిక్యం కైవసం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు యువకులు పాల్గొన్నారు.

# చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరిక

**బిఆర్ఎస్ పార్టీ మైనార్టీ నాయకులు యండి అన్వార్ ఖాన్**

**మొయినాబాద్: జనవరి 16 ( ప్రజా జ్యోతి)**కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన, సంక్షేమ పథకాల అమలు నచ్చి బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు యండి అన్వార్ ఖాన్, యండి నూర్ బాయ్ టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్,పల్లగోల్ల అశోక్ యాదవ్, సమక్షంలో కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. శుక్రవారం ఎమ్మెల్యే కాలె యాదయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగ యండి అన్వార్ ఖాన్ మాట్లాడుతూ.. ప్రజాధరణ పొందుతూ సుస్థిర అభివృద్ధికై పాటుపడుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పాలనలో బంగారు తెలంగాణ దిశగా అడుగులేస్తున్న చేవెళ్ల నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తున్న చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం అదృష్టంగా భావిస్తున్నాని అన్నారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ చేరగు రామ కృష్ణ గౌడ్,కాంగ్రెస్ పార్టీ సినియర్ నాయకులు గడ్డం వెంకట్ రెడ్డి, ఈగ రవీందర్ రెడ్డి,యాలాల జైపాల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లేష్ యాదవ్, హన్మంత్ యాదవ్, బేగరి రాజు, కొత్తపల్లి విక్రమ్ రెడ్డి, కమ్మరి యాదగిరి చారి,బండారి చెంద్ర రెడ్డి, యండి మహీబ్ బాయ్ పాల్గొన్నారు.



## బిజెపి గెలుపు.. సంబరాల్లో బిజెపి నాయకులు



**చేవెళ్ల జనవరి 16(ప్రజా జ్యోతి):** మహారాష్ట్రలో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ బాంబే మున్సిపల్ కార్పొరేషన్ పూణే మున్సిపల్ కార్పొరేషన్ నాగపూర్ మున్సిపల్ కార్పొరేషన్ సహా పలు కార్పొరేషన్లలో ఘన విజయం సాధించడం పట్ల హర్షిస్తూ చేవెళ్ల బిజెపి నాయకులు మున్సిపల్ అధ్యక్షుడు అత్తెలి అనంత్ రెడ్డి ఆధ్వర్యంలో సంబరాలు జరుపుకున్నారు. టపాసులు పేలిస్తూ స్వీట్లు పంచుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలంతా మోడీ నాయకత్వాన్ని కోరుకుంటున్నారని రానున్న మున్సిపల్ ఎన్నికల్లో బిజెపి పార్టీ గెలుపుకు కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై బోయిన్‌పల్లి పోలీసుల అవగాహన కార్యక్రమం

### -డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్, ట్రాఫిక్ నియమాలపై ప్రజలకు సూచనలు




**బోయిన్‌పల్లి, జనవరి 16 (ప్రజా జ్యోతి):** సికింద్రాబాద్ బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో రోడ్డు భద్రతపై ప్రజలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని బోయిన్‌పల్లి పోలీస్ ఇన్‌స్పెక్టర్ తిరుపతి రాజు ఆధ్వర్యంలో చేపట్టారు. ఈ సందర్భంగా డ్రంక్ అండ్ డ్రైవ్, హెల్మెట్ ధరించడం, వాహన ఇన్సూరెన్స్, ట్రిపుల్ రైడింగ్, ట్రాఫిక్ నిబంధనలపై ప్రజలకు అవగాహన కల్పించారు. సి.ఐ తిరుపతి రాజు మాట్లాడుతూ, ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. మద్యం సేవించి వాహనాలు నడపడం, ట్రిపుల్ రైడింగ్ చేయడం, మైనర్లకు వాహనాలు ఇవ్వడం సమస్యలను కొనితెచ్చుకున్నట్లేనని హెచ్చరించారు. రోడ్డు భద్రతా నిబంధనలు పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించి అందరూ సురక్షితంగా ఉండాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సై కిరణ్ నందిత తో పాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## మొయినాబాద్ మండలంలో తరచుగా ప్రమాదాలు జరిగే నేషనల్ హైవే బ్లాక్ స్పాట్ ఏరియా సందర్శించిన నేషనల్ హైవే జయరాం, మెగా మేనేజర్ చిరంజీవి మొయినాబాద్ సీఐ పవన్ కుమార్ రెడ్డి




**మొయినాబాద్ జనవరి 16 (ప్రజా జ్యోతి)** రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరిగే నేషనల్ హైవే యాక్సిడెంట్స్, బ్లాక్ స్పాట్ ఏరియాలను సదర్శించిన మొయినాబాద్ మండలంలోని తాజ్ సర్కిల్ దగ్గర తరచుగా ప్రమాదాలు జరగడంతో నేషనల్ హైవే జయరాం, మొయినాబాద్ పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ పవన్ కుమార్ రెడ్డి, బ్లాక్ స్పాట్ ఏరియా తాజ్ సర్కిల్ ని సందర్శించి, ప్రధాన చౌరస్తాలో రేడియం స్టిక్కర్లతో కలిగిన భారీ కేడ్లను, వద్ద లైటింగ్, స్పీడ్ నియంత్రణ కోసం, సూచికలు, బ్లింకింగ్ లైట్స్, వాహనదారులు నెమ్మదిగా వెళ్లడానికి భారీ కేడ్లను, ఏర్పాటు చేస్తామని మెగా మేనేజర్ చిరంజీవి అన్నారు, మొయినాబాద్ ఎస్ ఐ, వెంకన్న, ఎస్ ఐ,కిషన్ సింగ్, ఎస్ ఐ, సుభాష్, కానిస్టేబుల్స్ ఉన్నారు,

# సికింద్రాబాద్ బచావో -- ఆత్మగౌరవ పరిరక్షణకు శాంతి ర్యాలీ

### - 17న నల్లజెండాలతో భారీ ర్యాలీ -- కేటీఆర్ హాజరు

### - మాజీమంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్







**సికింద్రాబాద్/బోయిన్ పల్లి, జనవరి 16. (ప్రజా జ్యోతి):** మా అస్తిత్వం, మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తే ఊరుకునేది లేదని, అందుకోసం ఎంతటి పోరాటానికైనా వెనుకాడబోమని మాజీమంత్రి, సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్ యాదవ్ స్పష్టం చేశారు. శుక్రవారం బాలం రాయ్‌లోని క్లాసిక్ గార్డెన్‌లో "సికింద్రాబాద్ బచావో" పేరుతో నిర్వహించిన కంటోన్మెంట్ నియోజకవర్గ బీఆర్ఎస్ పార్టీ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, 220 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సికింద్రాబాద్ పేరు, చారిత్రక ఆనవాళ్లు లేకుండా చేయడానికి రాష్ట్ర ప్రభుత్వం కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఈ ప్రాంతంలో పుట్టి పెరిగిన ప్రజలుగా పార్టీలకు అతీతంగా ఈ నెల 17వ తేదీన సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ నుంచి నల్లజెండాలు, కండువాలతో శాంతి ర్యాలీ ప్రారంభమై క్లాక్ టవర్, ప్యాట్నీ, ప్యారడైజ్ సర్కిల్ మీదుగా ఎంజీ రోడ్డులోని మహాత్మాగాంధీ విగ్రహం వరకు కొనసాగుతుందని తెలిపారు. ఈ శాంతి ర్యాలీకి బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతారని వెల్లడించారు. మన ప్రాంత చరిత్రను కాపాడుకోవడం, మన ఆత్మగౌరవాన్ని పరిరక్షించుకోవడం కోసం జరుగుతున్న ఈ ర్యాలీలో అన్ని వర్గాల ప్రజలు, అన్ని కులాలు, ఉద్యమ సంఘాలు, వ్యాపార, వాణిజ్య, కార్మిక సంఘాలు పెద్ద సంఖ్యలో పాల్గొని మద్దతు తెలపాలని ఆయన పిలుపునిచ్చారు.

ఈ సందర్భంగా "సికింద్రాబాద్ బచావో" పోస్టర్‌ను ఆవిష్కరించారు.

**. న్యాయస్థానంలోనే తేల్చుకుంటా : తలసాని**

ముఖ్యమంత్రిపై అనుచిత వ్యాఖ్యలు చేశారనే ఆరోపణలతో తనపై నమోదైన కేసును న్యాయస్థానంలోనే తేల్చుకుంటానని తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. చట్టం అందరికీ సమానంగా వర్తించాలని, ఇకపై అధికారంలో ఉన్నవారు ఎవరైనా అసభ్య పదజాలంతో మాట్లాడినా, ఇష్టానుసారంగా వ్యవహరించినా తమ ఫిర్యాదులపై కూడా అదే స్థాయిలో చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేషన్ ఛైర్మన్ గజ్జెల నగేష్, లష్కర్ జిల్లా సాధన సమితి అధ్యక్షుడు గుర్రం పవన్ కుమార్ గౌడ్, కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జక్కుల మహేశ్వర రెడ్డి, పాండు యాదవ్, టి.ఎన్. శ్రీనివాస్, అనిత ప్రభాకర్, నళిని కిరణ్, కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మొయినాబాద్ మున్సిపాలిటీ 15 కోట్ల నిధులతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శంకుస్థాపన

### - చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాదయ్య

### - మొయినాబాద్ మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్





**మొయినాబాద్ జనవరి 16(ప్రజా జ్యోతి)** మొయినాబాద్ మున్సిపల్ పరిధిలోని యెన్కెపల్లి ,మూర్తుజాగూడ, సురంగల్, చిల్కూర్, పెద్దమంగళారం, అపోజిగూడ, వార్డుల అభివృద్ధి కోసం 15 కోట్ల నిధులతో సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ అభివృద్ధి పనులకు శుక్రవారం చేవెళ్ల ఎమ్మెల్యే కాలే యాదయ్య స్థానిక నాయకులతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలో నూతనంగా ఏర్పడిన మున్సిపాలిటీకి 15 కోట్ల నిధులు కేటాయించింది, కొత్తగా ఏర్పడిన మున్సిపాలిటీల అభివృద్ధే లక్ష్యంగా ప్రభుత్వం పనిస్తుందని అన్నారు. పేద ప్రజలకు ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేసింది, కాంగ్రెస్ పార్టీతో పేద ప్రజలకు న్యాయం, సీసీ రోడ్డు, అండర్ డ్రైనేజీ నిర్మాణం ద్వారా కాలనీలో గ్రామాల్లో రోడ్లపై నీరు నిలవడం బురద వంటి సమస్యలు తొలగిపోతాయని, ఎమ్మెల్యే కాలె యాదయ్య అన్నారు. మున్సిపాలిటీలను అన్నిరంగాల్లో అభివృద్ధి చేసి సమస్యలు లేని మున్సిపాలిటీలుగా తీర్చిదిద్దుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఖాజా మొయిజుద్దీన్, టీపీసీసీ కార్యవర్గ సభ్యులు షాబాద్ దర్శన్, మాజీ జడ్పీటీసీ కాలే శ్రీకాంత్, పీఏసీఎస్ చైర్మన్ చంద్రారెడ్డి, పల్లగోల్ల మల్లేష్ యాదవ్, రామకృష్ణ గౌడ్, రవీందర్ రెడ్డి,పల్లగోల్ల అశోక్ యాదవ్, గున్నాల సుధాకర్ రెడ్డి, చిలుకూరు రాజు, బేగరీ రాజు, గడ్డం వెంకట్ రెడ్డి, పట్నం రాంరెడ్డి, నేరెట్ల రాజుగౌడ్, సురంగల్ యాది గిరి చారి, యెన్కెపల్లి మాజీ సర్పంచ్ అమర్నాథ్ రెడ్డి, మాజీ సర్పంచ్ చందన చంద్రయ్య,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అల్లం వెంకటేష్ గౌడ్, ఎల్గని సత్యనారాయణ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు న్యాలటి రాజేష్, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కావాలి రమేష్ ముదిరాజ్, న్యాలటి చిట్టిబాబు, యోంగని న్యాయవాది మల్లేష్,శివ రెడ్డి, అశోక్ రెడ్డి, అనంతరెడ్డి, ఈదుల కంటి వెంకటేష్ ముదిరాజ్, నాగేందర్ గౌడ్, ప్రభాకర్ గౌడ్,అల్లం హరీష్ గౌడ్, సురేష్ గౌడ్,రవి శ్యామ్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపీటీసీలు, అధికారులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య



**సికింద్రాబాద్/బోయిన్‌పల్లి, జనవరి 16. (ప్రజా జ్యోతి):** బోయిన్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో డబుల్ పురహల్ట్ రైల్వే స్టేషన్ సమీపంలో గురువారం సాయంత్రం రైలు కింద పడి వ్యక్తి ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై కిరణ్ తెలిపిన వివరాల ప్రకారం, మృతుడు జి. నరేష్ (38), సుచిత్ర, మేడ్చల్--మల్కాజ్‌గిరి నివాసి. అనారోగ్య కారణాల వల్ల ఎదురుగా వచ్చిన ఎన్ జి ఎం గూడ్స్ రైలు కింద పడి ఆత్మహత్య చేసుకున్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. మృతదేహాన్ని గాంధీ హాస్పిటల్ కు తరలించి, శవపంచనామా అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# రోడ్డు భద్రతపై అవగాహన కలిగి ఉండాలి

**జిల్లా అడిషనల్ కలెక్టర్ విజయెందర్ రెడ్డి**
**మద్యం సేవించి, వాహనాలను నడపడమే ప్రమాదాలకు ప్రధాన కారణం**
**కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి**
**జిల్లా కలెక్టర్ కార్యాలయం లో అరైవ్ అలైమ**
**రోడ్డు భద్రతాపై అవగాహన**



**శామీర్ పేట్,జనవరి 16 (ప్రజా జ్యోతి)** తెలంగాణ రాష్ట్ర పోలీసుల ప్రతిష్టాత్మక “అరైవ్ అలైమ రోడ్డు భద్రతా ప్రచారంలో భాగంగా శుక్రవారం మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టర్ కార్యాలయం లో రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అడిషనల్ కలెక్టర్ విజయెందర్ మాట్లాడుతూ...ప్రయాణాల సమయంలో రోడ్డు భద్రతపై వాహనదారులు, ప్రజలు, విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని సూచించారు.ప్రతి వ్యక్తి సురక్షితంగా ఇంటికి చేరుకోవడమే కుటుంబాల ఆనందానికి మూలమని, అదే “అరైవ్ అలైమ ప్రచారం యొక్క ప్రధాన లక్ష్యమని ఆయన తెలిపారు. అధిక శాతం రోడ్డు ప్రమాదాలు మానవ తప్పిదాల వల్లనే జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు.పోలీసుల కోరిక మేరకు హెల్మెట్ లు లేని ద్విచక్ర వాహనదారులతో పాటు, సీటు బెల్ట్ ధరించని వాహనదారులను మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కలెక్టరెట్ కార్యాలయంలోకి అనుమతించకుండా చర్యలు తీసుకుంటామని తెలిపారు.అతి వేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, తప్పు వైపు డ్రైవింగ్, డ్రైవింగ్ సమయంలో మొబైల్ ఫోన్ వినియోగం వంటివి తీవ్ర మైన ప్రమాదాలకు ప్రధాన కారణాలని కుషాయిగూడ ఏసీపీ వెంకట్ రెడ్డి అన్నారు. ఇవి అనేక కుటుంబాలకు తీరని నష్టం, బాధ కలిగిస్తున్నాయని తెలిపారు. ప్రతి రోడ్డు వినియోగదారుడు ట్రాఫిక్ నియమాలను ఖచ్చితంగా పాటిస్తే ప్రమాదాల సంఖ్యను గణనీయంగా తగ్గించవచ్చని శామీర్ పేట్ సీఐ శ్రీనాథ్ స్పష్టం చేశారు.డ్రైవింగ్ లైసెన్స్, వాహన ఇన్సూరెన్స్ పొందే విదివిధానల గురించి ఉద్యోగుల అనుమానాలను నివృత్తి చేసి వారితో ప్రతిజ్ఞ చేయించారు. ఈ మధ్యన జరిగిన రోడ్డు ప్రమాదాల వీడియోలను ట్రాఫిక్ పోలీసులు ప్రదర్శించారు.

**మున్సిపాలిటీలో అవగాహన**

అలియాబాద్ మున్సిపల్ కార్యలయంలో మరియు మూడుచింతలపల్లి మున్సిపల్ కార్యాలయలలో సిబ్బంది తో కలిసి శామీర్పేట్ ఎస్సై లు సోమిరెడ్డి, కృష్ణా లు అరైవ్ అలైవ్ రోడ్డు భద్రతా పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మునిసిపాలిటీ ల కమిషనర్ లు,చంద్రశేఖర్, పవన్ కుమార్,ట్రాఫిక్ ఎస్సై నవీన్ రెడ్డి, ఏ ఎమ్ వీ ఐ త్రివేణి లు పాల్గొన్నారు.



# మంఖల్ గ్రామాన్ని మండల కేంద్రంగా గుర్తించాలి

**- మంఖల్ మండల కేంద్రం గా అందరికీ అందుబాటులో ఉంటుంది**
**- రెవెన్యూ పరంగా రవాణా పరంగా కమర్షియల్ పరంగా అనుకూలంగా మంఖల్**
**- చరిత్ర కలిగిన మంఖల్ మండల కేంద్రంలో ప్రకటించాలి**
**- రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మణికొండ నర్సింగ్ రాజ్**



**మహేశ్వరం, జనవరి 16, (ప్రజా జ్యోతి)**మంఖల్ గ్రామాన్ని మండల కేంద్రంగా గుర్తించాలని రంగారెడ్డి జిల్లా బిజెపి ఉపాధ్యక్షుడు మణికొండ నర్సింగ్ రాజ్ అన్నారు. ఈ సందర్భంగా నర్సింగ్ రాజ్ మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా మహేశ్వరం నియోజకవర్గం తుక్కుగూడ జిహెచ్ఎంసి మంఖల్ గ్రామాన్ని మండల కేంద్రంగా చేస్తే అన్ని ప్రాంతాల వారికి అనుకూలంగా ఉంట ుందని ముఖ్యంగా రవాణా పరంగా ఆర్థికంగా రెవెన్యూ పరంగా కమర్షియల్ పరంగా ఏ విధంగా చూసినా మంఖల్ గ్రామాన్ని మ ండల ం గా ప్రకటిస్తే ఎలాంటి ఇబ్బందులు ఉండవని మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన అన్నారు. ఫ్యూచర్ సిటీ దృష్టిలో పెట్టుకొని మంఖల్ చుట్టు ఔటర్ రింగ్ రోడ్ ఉండడం పక్కనే కూత వేటు దూరంలో ఏర్పాటు ఇటు ఫ్యాబ్ సిటీ హాట్ హార్డ్ వేర్ పార్కు ఇలా అన్ని రంగాల వారికి అనుకూలంగా ఉంటుందని పరిపాలన పరంగా కూడా చాలా బాగా ఉంటుందని ఆయన అన్నారు. 1985 లో ముఖ్యమంత్రి గా ఎన్టీఆర్ ఉన్నప్పుడు కొత్త మండలాలను ఏర్పాటు చేశారు. అప్పుడు మంఖల్ గ్రామాన్ని ప్రత్యేక మండలం గా గుర్తించి మండలంగా చేసే క్రమంలో కొందరు రాజకీయ లబ్ధి కోసం మంఖల్ గ్రామాన్ని మండలం కాకుండా అడ్డుకున్నారు. చరిత్ర పరంగా చూసిన మంఖల్ గ్రామానికి చరిత్ర ఉందని అధికంగా రెవెన్యూ కలిగిన గ్రామం అని మంఖల్ మహేశ్వరం అంటేనే ఇప్పటికీ హైదరాబాద్ వారికీ తెలుస్తుందని అన్నారు. కావున మంఖల్ గ్రామాన్ని మండల కేంద్రంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గతంలో మంఖల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించే సమయంలో కొంతమంది కుట్ర చేసి మంఖల్ కాకుండా మహేశ్వరాని మండలం గా చేశారని అదేవిధంగా మంఖల్ గ్రామాన్ని మున్సిపాలిటీగా చేసే సమయంలో కూడా సెంటు భూమి రెవెన్యూ లేని తుక్కుగూడను మున్సిపల్ గా చేశారని ఇలా ప్రతిసారి మంఖల్ గ్రామానికి అన్యాయం జరుగుతుందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.ప్రతిసారి ఏదోరకంగా రాజకీయంగా అడ్డుపడుతూ గ్రామానికి అన్యాయం చేశారని ఇకనైనా నాయకులు అధికారులు గుర్తించి మంఖల్ గ్రామానికి మండలంగా ప్రకటిస్తే అభివృద్ధి తోపాటు అందరికీ అనుకూలంగా ఉం టుందని అద్భుతమైన ప్రగతి జరుగుతుం దని మరోసారి మంఖల్ గ్రామానికి అన్యాయం చేయకుండా న్యాయం చేస్తూ మంఖల్ గ్రామాన్ని మండలంగా ప్రకటించాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. గతంలో మంఖల్ గ్రామ పంచాయతీ పరిధిలో తుక్కుగూడ ఒక వార్డుగా ఉండేదని అలాంటి మంఖల్ గ్రావ ాన్ని అన్యాయం చేస్తూ ఎక్కడ మంఖల్ గ్రామం పేరు లేకుండా చేస్తున్నారని చరిత్ర కలిగిన మంఖల్ గ్రామాన్ని చరిత్రలో లేకుండా చేస్తున్నారని నర్సింగ్ రాజ్ ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి మంఖల్ గ్రామానికి అన్యాయం జరిగితే చూస్తూ ఊరుకోమని ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అధికారులు నాయకులు ఆలోచన చేసి మంఖల్ గ్రామానికి మండలంగా ప్రకటించాలని నర్సింగ్ రాజ్ కోరారు.

# కె ఆర్ డెవలపర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ ప్రారంభం.

**కోటపల్లి,జనవరి16(ప్రజా జ్యోతి)**: బుగ్గాపురం గ్రామంలో కె.ఆర్ డెవలపర్స్ ఆధ్వర్యంలో క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించడం జరిగింది యువకులు సంక్రాంతి సెలవుల్లో క్రీడలపై ప్రత్యేక దృష్టి సారించి మానసిక ఉల్లాసంగా దేహ దారుఢ్యాన్ని పెంపొంచే విధంగా స్నేహ పూర్వక భావనతో మంచి వాతావరణంలో యువకులు అందరూ పాల్గొని యువకులు క్రీడలలో నైపుణ్యాని సాధించాలని అన్నారు. మొదటి బహుమతి 20000, రెండవ బహుమతి 10000 రూపాయలు, అందించడం జరుగుతుంది. మొత్తం 24 జట్లు పాల్గొంటున్నాయి అని కె.ఆర్ డెవలపర్స్ రాములు యాదవ్. ఎక్స్ ఎంపీపీ బంటారం అన్నారు. టోర్నమెంట్ ప్రారంభోత్సవంలో గ్రామ సర్పంచ్ మహేందర్ ఉప సర్పంచ్ మల్లేశం, ఏఎస్ఐ వెంకటప్ప, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉప్పరి మహేందర్,పతంగిపాండు, గ్రామ పెద్దలు బోయ వెంకటయ్య, జనార్దన్ రెడ్డి, శ్రీనివాస్



రెడ్డి, ఆర్గనైజర్ శ్రీనివాస్, బుగాపురం యువకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# మోత్కూర్లో ఘనంగా సంక్రాంతి ముగ్గుల పోటీలు



**దోమ జనవరి 16 ( ప్రజా జ్యోతి )** : మండల పరిధిలోని మోత్కూర్ గ్రామంలో సంక్రాంతి పండుగ సందర్భంగా సర్పంచ్ కొత్తపేట ఆనంద్ ఆధ్వర్యంలో గ్రామ మహిళలకు ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈ ముగ్గుల పోటీల్లో అత్యధిక సంఖ్యలో మహిళలు,యువతులు,చిన్నారులు పాల్గొని రంగురంగుల ముగ్గులు వేయడం జరిగింది. ఈ ముగ్గులు సంక్రాంతి పండుగ విశేషాలను,సంస్కృతి సంప్రదాయాలు,దేశ ఐక్యత చాటిచెప్పేలా వేయడం జరిగింది. ఈ పోటీల్లో మొదటి విజేతగా నిలిచిన గడ్డలి నందిని కి బహుమతి గా వాటర్ ఫిల్టర్,రెండవ విన్నర్ కొత్తపేట గాయిత్రి కి ప్రెషర్ కుక్కర్,మూడవ విన్నర్ కుమ్మరి శ్రీవాణి,చాకలి సంగీత లకు హాట్ బాక్స్ ను అదేవిధంగా ఈ ముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి టిఫిన్ బాక్స్ లను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమం నిర్వహించిన సర్పంచ్ ఆనంద్ కుమార్ ని,ఈ కార్యక్రమానికి సహకరించిన జిల్లా బిసి ఉద్యోగ సంఘాల అధ్యక్షులు కె రామకృష్ణ ధనేశ్వర్ మరియు కాంగ్రెస్ నాయకులు మురళీధర్ రెడ్డి లను సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మోత్కూర్ గ్రామ పెద్దలు,కాంగ్రెస్ మరియు ఇతర పార్టీల నాయకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# గెలుపొందిన జట్లకు బహుమతులు అందజేత

**సర్పంచ్ లావణ్య మోహన్**
**మాజీ డైరెక్టర్ పల్లె ఆనందం.కుమారుడు.మనే ఆఫ్ ది మ్యాచ్ గెలుపొందిన పల్లె శివకుమార్**







**మోమిన్ పేట జనవరి 15 ప్రజా జ్యోతి** మోమిన్ పేట మండల పరిధిలోనిదుర్గం చెరువు గ్రామంలో గత మూడు రోజులుగా నిర్వహించిన క్రికెట్ టోర్నమెంట్ లో గెలుపొందిన ప్రథమ ద్వితీయ జట్లకు గురువారం బహుమతులు అందజేయడం జరిగిందని గ్రామ సర్పంచ్ లావణ్య మోహన్ తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం 8 టీమ్లలతో జరిగిన ఈ టోర్నమెంట్లో ఎలైట్ సూపర్ స్మాషర్స్ జట్టు విజయం సాధించి ప్రథమ బహుమతి అందుకుంది. భీమ్ లెవెన్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచి రెండో బహుమతులు అందజేయడం జరిగింది న్నారు. గ్రామీణ ప్రాంత యువత క్రీడల పట్ల ఆసక్తి పెంచుకోవాలన్నారు. భవిష్యత్తులో మరిన్ని క్రీడా కార్యక్రమాలు నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచులు హరిశంకర్, వేమారెడ్డి, కొండకల్ మల్లయ్య, మాజీ ఎంపిటిసి కుశల్ కుమార్, ఏఎంసీ డైరెక్టర్ వెంకటేశం,ఉప సర్పంచ్ సురియభిలాల్, వార్డు మెంబర్లు మల్లేశం, పాండు, రవీందర్, ప్రభాకర్, ఆనందం, శ్రీనివాస్, మానెమ్మ, బీమమ్మ, షమిబి ఫక్రుద్దీన్. దాతలు అరవింద్ కుమార్, హరి శంకర్. షరీఫ్, సామెల్. సిహెచ్ కృష్ణ, మాజీ డైరెక్టర్ పల్లె ఆనందం, వెంకటేశం గౌడ్, మురళి గౌడ్, శివకుమార్, సత్యనారాయణ గౌడ్, పల్లె శ్రీనివాస్, పల్లె బాలయ్య, సోషల్ మీడియా సహేందర్, గ్రామ పెద్దలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు.

# కృష్ణానదిలో నీట మునిగిన తండ్రి కొడుకులు

### -కుమారుడు మృతి, తండ్రి సీరియస్
### -దైవ దర్శనానికి వెళ్లినట్లు సమాచారం





**తాండూరు జనవరి 16 (ప్రజా జ్యోతి) :-** దైవ దర్శనానికి వెళ్లిన కుటుంబంలో తీవ్ర విషాదం అలుముకుంది. వివరాల్లోకి వెళితే వికారాబాద్ జిల్లా తాండూరు పట్టణానికి చెందిన మహేష్ కుమార్ , ప్రభుత్వ ఉపాధ్యాయురాలు శాంత దంపతులు కుటుంబ సభ్యులతో కలిసి దైవదర్శనానికి వెళ్లారు. అందులో భాగంగానే కృష్ణానదిలో ప్రమాదవశత్తు తండ్రి కొడుకులు నీట మునిగిన ఘటన చోటుచేసుకుంది. ఇద్దరిలో తాండూరు పట్టణంలోని శ్రీ చైతన్య పాఠశాల మొదటి బ్రాంచ్ లో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి గౌరీ ప్రీతం మృతి చెందగా తండ్రి మహేష్ కుమార్ అపస్మారస్కస్థితిలోకి వెళ్లడంతో స్థానికల సహాయంతో ఆసుపత్రికి తరలించారు. అక్కడి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నట్లు తెలిసింది. మహేష్ కుమార్ తాండూరు పట్టణంలోని శాలివాహన డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా విధులు నిర్వహించగా, శాంతా అనే మహిళ యాలాల మండలం బెన్నూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయులుగా పని చేస్తున్నట్లు తెలిసింది. దీంతో తాండూర్ పట్టణంలో తీవ్ర విషాదఛాయాలు అలుముకున్నాయి.

# భూతగాదా కేసులో ఏడుగురికి ఏడాది జైలు శిక్ష

### - పరిగి జేఎఫ్‌సిఎం కోర్టు తీర్పు

**పరిగి, జనవరి 16 (ప్రజాజ్యోతి):** వికారాబాద్ జిల్లా పరిగి పోలీస్ స్టేషన్ పరిధిలోని నజీరాబాద్ తండాకు చెందిన ఒక మహిళపై భూతగాదా నేపథ్యంలో అసభ్యకరంగా ప్రవర్తించిన కేసులో ఏడుగురు నిందితులకు ఒక్కొక్కరికి ఏడాది సాధారణ కారాగార శిక్ష విధిస్తూ పరిగి జుడీషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టు శుక్రవారం తీర్పు వెలువరించింది. పరిగి ఎస్.ఐ. మోహన కృష్ణ తెలిపిన వివరాల ప్రకారరౌ నజీరాబాద్ తండాకు చెందిన చెంపిలి బాయి అనే మహిళతో అదే తండాకు చెందిన పాలివారు భూమి విషయంలో గొడవకు దిగారు. ఈ క్రమంలో ఆమెపై దాడి చేసి, దుస్తులు చింపివేసి అసభ్యకరంగా ప్రవర్తించి అవమానించారు. బాధితురాలి పరిగి పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు మేరకు 2017లో ఈ కేసు నమోదు కాగా, సుదీర్ఘ విచారణ అనంతరం శుక్రవారం తీర్పు వెలువడింది. జేఎఫ్‌సిఎం మెజిస్ట్రేట్ నాగుల శిల్ప నేరం రుజువైన కాట్రావత్ రాజు, కాట్రావత్ సాలిబాయి, కాట్రావత్ గణపతి, కాట్రావత్ మోహన్, కాట్రావత్ గాంబ్లిబాయి, కాట్రావత్ రాజాబాయి తోపాటు కాట్రావత్ మంజులను దోషులుగా నిర్ధారించారు. వీరికి ఒక్కొక్కరికి ఒక సంవత్సరం జైలు శిక్షతో పాటు రూ. 2,500 చొప్పున జరిమానా విధిస్తూ కోర్టు ఆదేశాలు జారీ చేసింది. ఈ కేసును మొదటగా కృష్ణ ఓబుల రెడ్డి దర్యాప్తు చేయగా, ప్రస్తుత దర్యాప్తు అధికారి బి. మోహన్ కృష్ణ విచారణను పూర్తి చేశారు. కోర్టులో ఏపీపీవో సమీనా బేగం సమర్థవంతంగా వాదనలు వినిపించగా, సిడిఓ అలాగే లైజన్ ఆఫీసర్‌గా హెడ్ కానిస్టేబుల్ బి. రమేష్ కుమార్ కీలక బాధ్యతలు నిర్వహించినట్లు ఎస్. ఐ. మోహన కృష్ణ తెలిపారు.

## కొత్తపల్లి గ్రామంలో ప్రశాంతంగా

# ముగిసిన క్రికెట్ టోర్నమెంట్

### - మొదటి బహుమతిగా టైగర్ టీం రెండవ బహుమతిగా ఈగల్ టీం విజయం సాధించారు





**చౌడాపూర్ మండల్ (ప్రజా జ్యోతి) జనవరి 16**: వికారాబాద్ జిల్లా చౌడాపూర్ మండల కేంద్ర పరిధిలోని కొత్తపల్లిలో సంక్రాంతి పండగ సందర్భంలో సీజన్ (6) క్రికెట్ టోర్నమెంట్ నూతన సర్పంచ్ జంబుల రజిత నర్సింలు,ఉప సర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్ ఆధ్వర్యంలో నాలుగు రోజుల నుండి నిర్వహిస్తున్న క్రికెట్ టోర్నమెంటులో 6 పై మొదటి విన్నర్ గా (టైగర్) టీం 11000/-వేల రూపాయలు విజయం సాధించారు. రెండవ విన్నర్ గా (ఈగల్) టీం 5000/- వేల రూపాయలు విజయం సాధించారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు మాట్లాడుతూ. ఈ పోటీలు స్థానిక క్రీడాభివృద్ధికి,యువతలో క్రికెట్ పై ఆసక్తిని పెంచడానికి దోహదపడతాయి. క్రీడల్లో గెలుపోటములు సహజమని,గెలుపుతో పొంగిపోకుండా,ఓటఅబశ్రీశ్రీమితో కుంగిపోకుండా పోటీతత్వం అలవర్చుకోవాలని అన్నారు. అలాగే క్రీడాకారులకు మొదటి బహుమతిగా మాజీ సర్పంచ్ నీరజ వీర సింహారెడ్డి11000/-వేల రూపాయలు క్రీడాకారులకు అండగా నిలిచారు. రెండవ బహుమతిగా కొత్తపల్లి గ్రామ మత్స్యకారుల సంఘం 5000/- వేల రూపాయలు క్రీడాకారులకు అండగా నిలిచారు. క్రికెట్ టోర్నమెంటులో మొదటి బహుమతి సాధించినందుకు టైగర్ టీం కు ఇప్పపల్లి కేశవులు బోనస్ గా 1000/- రూపాయలు చాకచక్కంగా ఆడినందుకు బోనస్ అందజేయడం జరిగింది. క్రీడాకారులకు జేర్సీ స్పాన్సర్ గా గ్రామ పెద్దలు బౌంద్రి బ్లాస్టర్స్ టీంకు గ్రామ స్థానిక సర్పంచ్ జంబల రజిత నర్సింలు,ఈగల్ టీం కు జోగు శ్రీనయ్య,టైగర్ టీంకు రాజు,స్ట్రైకర్ టింకు ఉపసర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాస్, ఛాలెంజర్ టీం కు నంచర్ల హనుమంతు,ఫాల్కన్ టీంకు కటికే యాదిలాల్, చెన్నయ్య క్రీడాకారులకు మొదటి రెండవ బహుమతులుగా మెమోరండం క్రీడాకారులకు పంతుల మహేందర్ రెడ్డి అన్ని విధాలుగా స్పాన్సర్ చేయడం జరిగింది. అలాగే కన్మన్ కాల్వ టెంట్ హౌస్ బాలరాజ్ క్రీడాకారులకు భోజనాలు,త్రాగునీటి సౌకర్యాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సర్పంచ్ జంబుల రజిత నర్సింలు, ఉపసర్పంచ్ ఎడ్ల రాములమ్మ శ్రీనివాసులు, బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఆంజనేయులు,కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షులు ఎడ్ల మన్యం, చౌడాపూర్ మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పెంటల చెన్నయ్య,మచ్చ కారుల సంఘం అధ్యక్షుడు జంబల అనంతయ్య,పల్లె ముని హనుమంతు,పంతుల మహేందర్ రెడ్డి,వార్డ్ మెంబర్ కటికే యాది లాల్,కామారం శీను, సన్నల రామచందర్, కరోబార్ పల్లె ముని లక్ష్మణ్,గాడి గోపాల్,గ్రామ పెద్దలు కర్నే రామయ్య,బచ్చి రాములు,పాండు గ్రామ క్రీడాకారులు యువజన సంఘాల నాయకులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

# రూ. 5 కోట్లతో ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల ప్రారంభం



**పరిగి, జనవరి 16 (ప్రజా జ్యోతి):** పరిగి మున్సిపాలిటీ పరిధిలోని తుంకుల్ గడ్డలో రూ. 5 కోట్ల వ్యయంతో నిర్మించిన ట్రైబల్ వెల్ఫేర్ బాలికల పాఠశాల భవనాన్ని పరిగి ఎమ్మెల్యే డాక్టర్ టి. రామ్మోహన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే టీఆర్ఆర్ మాట్లాడుతూ, గిరిజన బాలికలకు నాణ్యమైన విద్య అందించడమే రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని తెలిపారు. విద్య ద్వారానే సామాజిక, ఆర్థిక అభివృద్ధి సాధ్యమవుతుందని, ముఖ్యంగా గిరిజన ప్రాంతాల్లో బాలికల విద్యకు ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. గిరిజన బాలికలు విద్యలో వెనుకబడకుండా ఉండేందుకు వసతి గృహాలు, పాఠశాల భవనాలు, మౌలిక వసతులు, నాణ్యమైన భోజనం, పాఠ్యసామగ్రి వంటి సదుపాయాలను ప్రభుత్వం విస్తృతంగా కల్పిస్తోందన్నారు. నూతనంగా ప్రారంభించిన ఈ పాఠశాల భవనం ద్వారా విద్యార్థినులకు మెరుగైన వాతావరణంలో చదువుకునే అవకాశం లభిస్తుందని చెప్పారు. ట్రైబల్ వెల్ఫేర్ విద్యాసంస్థల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయిస్తూ గిరిజన విద్యార్థినుల భవిష్యత్తును బలోపేతం చేస్తోందని పేర్కొన్నారు. బాలికలు చదువులో రాణించి ఉన్నత స్థానాలకు చేరుకుని సమాజానికి ఆదర్శంగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ట్రైబల్ వెల్ఫేర్ శాఖ అధికారులు, ప్రజాప్రతినిధులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థినులు, స్థానికులు పాల్గొన్నారు. అనంతరం పరిగి మున్సిపల్ పరిధిలోని రుక్కుంపల్లి గ్రామంలో రూ. 13 లక్షల వ్యయంతో నిర్మించిన సీసీ రోడ్డును, ఫైర్ స్టేషన్ వద్ద మున్నూరు కాపు స్మశాన వాటికలో నూతన బోర్‌ను ప్రారంభించారు. అలాగే నజీరాబాద్‌లో రూ. 5 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డును కూడా ఎమ్మెల్యే టీఆర్ఆర్ ప్రారంభించారు.



# భక్తిశ్రద్ధలతో గ్రామదేవతల జాతర ఉత్సవాలు

### -అమ్మవార్లను దర్శించుకున్న స్థానికులు
### -పాడి పంటలతో వర్ధిల్లాలని ప్రత్యేక పూజలు

**పెద్దేముల్ జనవరి 16 ప్రజా జ్యోతి :-** వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండలం జనగామ గ్రామంలో గ్రామ దేవతల జాతర ఉత్సవాలు భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు మహిళ భక్తులు అమ్మవారికి బోనాలతో నైవేద్యాలు సమర్పించి ప్రత్యేక మొక్కలు తీర్చుకున్నారు. అనంతరం స్థానిక సర్పంచ్ గ్రామ పెద్దలు గ్రామదేవతలకు పూజలు చేసి గ్రామములో పాడిపంటలతో పాటు అందరూ సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ప్రత్యేకంగా పూజలు చేసి నైవేద్యాలు సమర్పించారు. ఈ జాతర ఉత్సవాలలో గ్రామ ప్రజలతో పాటు బంధువులు తదితరులు భారీగా పాల్గొన్నారు.

